


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

**ANDHRA UNIVERSITY**

Accredited by NAAC With 'A' Grade

ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in

aulooksvizag2019@gmail.com

ఫోన్: 0891-2844000

OCTOBER 01 - 07, 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 2 | సంచిక : 86 | పేజీలు : 8




రోజుకు సరాసరిన 16 గంటలు పనిచేయడం నా నైజం..

నో టైం టు వేస్ట్ అనేది నా నినాదం..

టీం వర్కుగా అందరినీ కలుపుకొని పనిచేయడమే నా స్టైల్..

పని ఏదైనా సక్సస్‌గా నిలవాలన్నదే నా లక్ష్యం..

ఛాలెంజింగ్ పనులను ఎంచుకోవడంపైనే నా ఇంట్రెస్ట్..

ఈ రోజు ఎంతపని చేశాను.. ఎంత మంచి జరిగిందన్నదే నా కొలమానం..

ఇవే జీవిత గమనంలో నేను పాటించే సిద్ధాంతాలంటారు ఆచార్య జేమ్స్ స్టీఫెన్. బోధన., రీసెర్చ్., పరిపాలన రంగాల్లో ఎంతో సాధించినప్పటికీ తాను రోజు పాటించే నియమాలు ఇవే అంటారాయన. ఇటీవల ఆంధ్రవిశ్వవిద్యాలయం నూతన రిజిస్ట్రార్‌గా (అడిషనల్ ఛార్జ్) బాధ్యతలు స్వీకరించిన ఆయన పలు విషయాలను ఏయూ లుక్స్‌తో పంచుకున్నారు.

వివరాలు 2,3లో

పరిశోధకుడిగా 32 పేటెంట్స్, 10 పీహెచ్‌డీలు,

60 పబ్లికేషన్స్‌తో పాటు 11 బుక్స్ రాశాను

సీఎం ఆలోచనలకు కార్యరూపమే భవిష్యత్ లక్ష్యం


ఆ ఐదు అంశాలపైనే తక్షణ కార్యాచరణ

ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్

# పని ఏదైనా.. నా లక్ష్యం అదే..!

## ఏయూ రిజిస్ట్రార్‌గా.. ఆచార్య జేమ్స్ స్టీఫెన్ అదనపు భాధ్యతలు స్వీకరణ

**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని ప్రతిష్టాత్మక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఛైర్ ప్రొఫెసర్‌గా, టీడీఆర్ హబ్ డీన్‌గా వ్యవహారిస్తున్న ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఇటీవల సంబంధిత ఉత్తర్వులను తన కార్యాలయంలో ఆచార్య జేమ్స్ స్టీఫెన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తన కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రార్‌గా అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు వర్సిటీ పాలక మండలి సభ్యులు, ప్రిన్సిపాల్స్, ఉన్నతాధికారులు, ఉద్యోగులు, విభాగాధిపతులు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులుకు అభినందనలు తెలియజేశారు.






వివరాలు 5,6లో

## నాలుగు దశాబ్దాల ప్రజాసేవలో

# ఏయూ యోగ విలేజ్

1985 నుంచి నిర్విరామ సేవలతో అంతర్జాతీయ గుర్తింపు

ఇక్కడ కోర్సులు చేసి.. ఇతర దేశాల్లో యోగా ట్రైనర్స్‌గా వందల మంది సేవలు

ప్రతి వారం ప్రకృతి వైద్య శిబిరంతో నగర వాసులకు ఆరోగ్యానికి బాటలు



# పని ఏదైనా.. నా లక్ష్యం అదే..!


## 32 పేటెంట్స్ సాధించా..

పేటెంట్ సాధించడం అనేది పెద్ద ప్రయాశతో కూడిన వ్యవహారం. టాఫిక్ సెర్చింగ్, పెటెంట్ స్పెసిఫికేషన్, డాక్యుమెంటేషన్, ఫైలింగ్, సబ్మిషన్ ఇలా ఎన్నో దశలను ఫేస్ చేయాల్సివుంటుంది. ఇప్పటి వరకు పరిశోధకుడిగా 32 అంశాల్లో నేను పేటెంట్స్ సాధించడం జరిగింది. నా పేటెంట్స్ అన్ని సమాజానికి అనుగుణమైన అంశాలపైనా, ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే సబ్జెక్టుపైనా చేసినవే. రూరల్ ఏరియాలకు సంబంధించిన అంశాలను ప్రధానంగా చేసుకొని చేసిన పరిశోధనలకూ పెటెంట్స్ లభించడం జరిగింది. దాదాపుగా నా పేటెంట్స్‌లో చాలా వాటికి వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సార్ మెంటర్‌గా వ్యహారించారు. ఇతర పనుల్లో రోజు ఎంత బీజీగా ఉన్నప్పటికీ రోజులో రెండు గంటలు ఖచ్చితంగా రీసెర్చ్‌పై దృష్టిసారిస్తాను. కొత్త ఐడియాలజీ, కొత్త సమస్యలకు పరిష్కారం చూపాలనే లక్ష్యంతో నిత్యం పరిశోధనాంశాలను ఎంచుకోవడం జరుగుతుంది. దీంతో పాటు నా అకాడమిక్ ప్రస్థానంలో ఎన్నో అవార్డులను గెలుచుకోవడం జరిగింది. నేను ' టెన్ ఇన్నోవేటీవ్ ఐడియాస్ త్రూ ఐటీ సొల్యూషన్స్' పేరుతో రాసిన పుస్తకానికి మంచి గుర్తింపు లభించింది. కోవిడ్-19 వ్యాప్తి సమయంలో చేసిన పరిశోధనకుగాను ఆస్ట్రేలియన్ సంస్థ ద్వారా పేటెంట్ అందుకోవడం ఆనందాన్ని కలిగించింది. కోవిడ్ సమయంలో ఏ చిన్న అనారోగ్య సమస్యకైనా ప్రజలు ఆందోళనకు గురయ్యే పరిస్థితి. చిన్నపాటి సమస్య వచ్చినా దాన్ని కోవిడ్‌గా భావించి హైరానా పడేవారు. దీంతో మేము ఆవిష్కరించిన ఎక్స్‌రే ఇమేజ్ కాన్సెప్ట్ ఆ సమస్యకు పరిష్కారం చూపించింది. ఈ ఎక్స్‌రే ఇమేజ్ ద్వారా అనారోగ్య సమస్య ఏంటనేది స్పష్టంగా గుర్తించడం సాధ్యమవుతుంది. దీంతో ఇది ప్రజల అపోహలను తీర్చిదింది. ఈ ఆవిష్కరణకు పేటెంట్ లభించడం ఆనందాన్నిచ్చింది. పేటెంట్స్ సాధనలో ఏయూ ఐపీఆర్ ఛైర్ అందించిన సహకారం అభినందనీయం.

ఒక వ్యక్తి ఒక పేటెంట్ సాధించడమే చాలా అద్భుత ఘట్టం. అలాంటిది పదుల సంఖ్యలో పేటెంట్లు సాధించడమంటే అది నిజంగా ఊహాలకందని విజ్ఞానమే. ఇంతటి ఖ్యాతిని సొంతం చేసుకోవడమంటే అది ఆ వ్యక్తి ఉన్నత విద్యాప్రస్థానానికి, అపార పరిశోధనాత్మక విజ్ఞానానికి ప్రతీకే. అయితే ఇంతటి విశిష్ట విజ్ఞానానికి నిలువుటద్దం ఆచార్య జేమ్స్ స్టీఫెన్. తన పరిశోధనాత్మక విజ్ఞానంతో ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 32 పేటెంట్లు సాధించారాయన.

## అంబేద్కర్ ఛైర్‌కే.. నా తొలి ప్రాధాన్యం..

అంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మక బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఛైర్ ప్రొఫెసర్‌గా నా ప్రస్థానం ప్రారంభమైంది. అంతకు ముందే ఏయూ ఎగ్జికుటీవ్ కౌన్సిల్ మెంబర్‌గా ఏయూ అభివృద్ధిలో నాకు భాగస్వామ్యం లభించింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ మినిస్ట్రీ ఏయూకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఛైర్‌ను మంజూరు చేయడం జరిగింది. దాని థ్రస్ట్ ఏరియా డిజిటల్ ఇండియా. ఇందులో భాగంగా ఛైర్ ప్రొఫెసర్ నియామకానికి వర్సిటీ యంత్రాంగం ఆలిండియా నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. యూజీసీ గైడ్‌లైన్స్ ప్రకారం నియామకం జరిగింది. దీనికి నేను దరఖాస్తు చేయగా ఢిల్లీ నుంచి వచ్చిన యూజీసీ కమిటీ మెంబర్స్ ఇంటర్వ్యూ ద్వారా నా స్పెషలైజేషన్‌కు ప్రాధాన్యతనిస్తూ నన్ను ఎంపిక చేయడం జరిగింది. దీంతో అంబేద్కర్ భావజాలంపై పనిచేయాలనే నా కోరిక నెరవేరింది. నేను ఎన్ని పనుల్లో బీజీగా ఉన్నప్పటికీ అంబేద్కర్ ఛైర్ ద్వారా జరిగే కార్యక్రమాలకే నా తొలి ప్రాధాన్యం ఇస్తుంటాను. 10 నెలల్లో 20 కార్యక్రమాలకు పైగా అక్కడ నిర్వహించడం జరిగింది.



ఆచార్య స్టీఫెన్ నిత్యం స్మరించుకున స్ఫూర్తి సందేశం ఇదే

## సీఎం సార్ అభినందన మరువలేనిది



2018లో సీఎం జగన్‌మోహనరెడ్డి సార్ అభినందించిన క్షణాలను ఎప్పటికీ మరిచిపోలేను. అప్పట్లో ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. ఆయన రాష్ట్రంలో చేపట్టిన పాదయాత్ర సెప్టెంబర్ 5, 2018 సమయంలో విశాఖలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా ప్రసాదరెడ్డి సార్‌తో కలిసి ఆయన్ని కలవడం జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన నన్ను సత్కరించడం జరిగింది. అనంతరం పలు విషయాలపై చర్చించిన ఆయన నాకు విద్యావృత్తిలో ఉజ్వల భవిష్యత్ ఉండాలంటూ ఆకాంక్షించడంతో పాటు విద్యారంగంలో నేను చేసిన కృషిని ప్రశంసించడం ఎప్పటికీ మరువలేని జ్ఞాపకం.

## టీచర్‌గా... 21 ఏళ్ల జర్నీ

ఇప్పటికే టీచర్‌గా 21 ఏళ్ల జర్నీని నేను పూర్తి చేసుకోవడం జరిగింది. 2002లో తొలిసారి పాటలు బోధించడం ప్రారంభించాను. తొలినాళ్లలో గంట పాఠం చెప్పాలంటే.. సుమారుగా మూడు గంటల పాటు ప్రిపేర్ అయ్యేవాడిని. ఆ రోజుల్లోనే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, థియరీ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులలో పాఠాలు చెప్పడం జరిగింది. 2005లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గాను, 2011లో అసోసియేట్ ప్రొఫెసర్ గాను, 2017లో ప్రొఫెసర్ గాను పదోన్నతులు లభించాయి. ఇండియన్ హాయ్యర్ ఎడ్యుకేషన్ నాలెడ్జ్ డెలిగేషన్‌కు మెంబర్ గా వ్యవహరించాను. ఓ ప్రైవేట్ కళాశాలకు ప్రిన్సిపల్ గా వ్యవహరించడం జరిగింది. 2020లో ఏపీ గవర్నమెంట్ ఏయూ ఈసీ మెంబర్ గా నియమించింది. పలు సంస్థలకు, సంఘాలకు ఈసీ, గవర్నింగ్ బాడీ మెంబర్ గా సేవలు సేవలందించాను. ఏయూ అమెరికన్ కార్నర్ కు మెంటర్‌గా, అంబేద్కర్ ఛైర్‌కు ఛైర్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను. నా అకాడమిక్ జర్నీలో ఇప్పటి వరకు 11 పుస్తకాలు రాయడం జరిగింది. 60 జాతీయ, అంతర్జాతీయ రీసెర్చ్ పేపర్స్ పబ్లికేషన్స్‌తో పాటు 10 మందికి (రెండు సబ్మిషన్ దశలో) పీహెచ్డీలు అందించడం, 12 జాతీయ అంతర్జాతీయ అవార్డులను అందుకోవడం జరిగింది.

## వీసీ ప్రసాదరెడ్డి సార్ క్రేజే.. నన్ను టీచర్‌ని చేసింది



వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సార్‌తో అనుబంధం వెలకట్టలేనిది. సార్ ఫ్యామిలీ తరువాత ఆయన్ని 25 ఏళ్లుగా అంతటి దగ్గరగా చూసిన అతికొద్ది మందిలో నేను ఒకడిని. ఆయన మనస్తత్వం, వర్కింగ్ స్టైల్, అకడమిక్ వ్యవహారాలు, అడ్మినిస్ట్రేషన్ పాలసీ ఇలా అన్నింటా ఆయన్ని చాలా దగ్గరుండి గమనించే అవకాశం నాకు లభించింది. టీచర్‌గా.., మెంటర్‌గా.., రీసెర్చర్‌గా.., మేధావిగా.., మంచి అడ్మినిస్ట్రేటర్‌గా.. డిపరెంట్ రోల్స్‌లో ఆయన్ని 25 ఏళ్లుగా నేను చూస్తూనే ఉన్నాను. నిజానికి ఆయన్ని మొదటి సారి చూసినపుడే నాకు ఆయనంతటి గొప్ప టీచర్ కావాలనే స్ఫూర్తి కలిగింది. ఆ సందర్భం 1996లో చోటుచేసుకుంది. సార్ అప్పట్లో కంప్యూటర్ శిక్షణ ఇవ్వడంలో చాలా ఫేమస్. ఆయన్ని అంతా కంప్యూటర్ ప్రసాదరెడ్డి అనేవారు. తన టీచింగ్ స్కిల్ ద్వారా నెట్ సెంటర్‌లో పనిచేసుకునే సాధారణ విద్యార్థులకు సైతం సీ లాంగ్వేజ్ నేర్పించి ఐటీ ఉద్యోగం కోసం ఇంటర్నేషనల్ ఫర్మ్‌కు రికమండ్ చేసేవారాయన. టీచింగ్‌లో ఆయని పరిజ్ఞానం, సామర్థ్యం అలాంటివి. సార్ క్లాసుల కోసం విద్యార్థులు తోసుకుంటూ తరగతిగదుల్లోకి వెళ్లడమే కాదు ముందు వరుసల్లో కూర్చునేందుకు పరితపించేవారంటే ఆయని క్రేజ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు సార్ యదార్థవంతమైన జీవితం, ఆయన జీవనశైలి ఆయన భోదించే పాఠాలకు మించి నన్ను బాగా ప్రభావితం చేశాయి. ఆయనంతటి గొప్ప టీచర్ కావాలనే ఆకాంక్ష నాలో పెరిగింది. దీంతో ఆ దిశగా నా అడుగులు ముందుకు పడ్డాయి. ఆ రోజుల్లో రూ.70 వేల సాలరీతో లభించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి రూ.8 వేలు జీతం లభించే టీచింగ్ వైపు నడిచాను. రెండేళ్ల తరువాత నేను ఓ కాలేజ్‌లో టీచర్‌గా విద్యార్థులకు పాఠాలు భోదించడం ప్రారంభించాను. అప్పట్లోనే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సబ్జెక్టుపై విద్యార్థులకు తరగతులు చెప్పేవాడిని. నా తరగతులకు సైతం విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించేది. ఈ క్రమంలో విద్యార్థుల ద్వారా నా టీచింగ్ స్కిల్ సార్ దృష్టికి వెళ్లి ఆయన నన్ను గుర్తించడం జరిగింది. దీంతో 2003లో నన్ను పిలిచి మా డిపార్టుమెంట్ స్టూడెంట్స్‌కి థియరీ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అనే కొత్త సబ్జెక్ట్ బోధించాలని అడిగారు. తొలుతా ఇది నిజమేనా.. సార్ ఏంటి నన్ను పిలిచి క్లాసులు చెప్పమనడం ఏంటని ఆశ్చర్యపోయా. లేదు నిజంగానే క్లాసులు చెప్పాలని కోరడంతో సరే సారన్నా. ఇలా ఆయనతో నా జర్నీ ప్రారంభమైంది. ఆయనకు విద్యార్థుల్లో ఉన్న క్రేజ్‌ను చూసి టీచర్ అవ్వాలనుకున్న నాకు రీసెర్చ్, అకాడమిక్, అడ్మినిస్ట్రేషన్ అంశాల్లో ఆయనతో కలిసి, ఆయని గైడెన్స్‌లో పనిచేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తాను. ఆయనకు నాపైనా, నా సామర్థ్యంపైనా పూర్తి విశ్వాసం. నాకు వన్స్ ఏదైనా పని అప్పగిస్తే.. ఇక దాన్ని ఆయన మరచిపోతారు. దాని గురించి ఫీడ్‌బ్యాకు కూడా తెలుసుకునే ప్రయత్నం చెయ్యరు. ఇది నా పనితీరుపై ఆయనకున్న నమ్మకానికి నిదర్శనం.

ఏయూ లుక్స్
తెలుగు వార పత్రిక
ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com



# పని ఏదైనా.. సక్సెస్సే నా లక్ష్యం

తొలినుంచి నాకు ఛాలంజింగ్ అంటే చాలా ఇష్టం. సక్సస్‌ను బాగా ఎంజాయ్ చేస్తాను. ఏపనైనా లక్ష్యంపైనే నా గురి ఉంటుంది. పూర్తి పారదర్శకతతో పనిచేయడం, ఆ పనిని వంద శాతం సక్సస్స్ చేయడమే నా లక్ష్యం. ఇప్పటి వరకు ఏ పని తలపెట్టిన వందశాతం సక్సస్ రేటును సాధించాను. 2013లో అడ్మిషన్లు తగ్గిపోయి, మూసివేతకు దగ్గరగా ఉన్న ఓ ఇంజినీరింగ్ కళాశాలకు యంగెస్ట్ ప్రిన్సిపల్‌గా నేను బాధ్యతలు తీసుకోవడం జరిగింది. నా వర్కింగ్ స్టైల్‌తో రోజు 14 నుంచి 16 గంటలు పనిచేసి చాలా తక్కువ టైంలోనే వేల మంది విద్యార్థులు ఆ కళాశాలలో సీట్లు కోసం పోటీ పడే స్థాయికి చేర్చడం మంచి అచీవ్‌మెంట్‌గా భావిస్తాను. ఈ క్రమంలో ఏఐసీటీఈ, కేంద్ర ఎంహెచ్‌ఆర్‌డీ నిర్వహించిన 'స్మార్ట్ ఇండియా కోడింగ్ కాంఫిటీషన్' లో నేను మెంటర్‌గా వ్యవహారించిన ఆ కళాశాల విద్యార్థుల బృందం వరుసగా నాలుగు సార్లు (2018, 19, 20, 21) విజేతగా నిలవడాన్ని ఫ్రౌండ్‌గా భావిస్తాను. యూఎస్‌లోని హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, పెన్సిల్వేనియా, బ్రూనేల్, కనెక్టికట్, న్యూయార్క్, లండన్ మెట్రోపాలిటన్ యూనివర్సిటీలను నేను సందర్శించడం జరిగింది. ఇండియా హాయ్యర్ ఎడ్యుకేషన్ నాలెడ్జి డెలిగేషన్ (యూఎస్‌ఏ)కు మెంబర్‌గా వ్యవహారించడం జరిగింది. దీంతో ఇండియన్ నుంచి వెళ్లే టీమ్స్ ద్వారా విదేశీ వర్సిటీల్లో ఉన్నదేమిటీ... ఇండియన్ వర్సిటీల్లో లోపాలు ఏమిటి.. అనే దానిపై అవగాహన పెంచుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలోనే ఏయూలో ఏర్పాటైన అమెరికన్ కార్నర్‌ను విజయవంతంగా ముందుకు నడిపించడం జరిగింది. ఇప్పటి వరకు మెంటర్‌గా 80 కు మించి కార్యక్రమాలు చేశాం. దీంతో సౌత్ ఇండియాలో బెస్ట్ ఫంక్షనింగ్ సెంటర్‌గా ఏయూ అమెరికన్ కార్నర్ సెంటర్‌కు మంచి గుర్తింపు లభించింది. అమెరికన్ కాన్సులేట్ ప్రత్యేకంగా అభినందించింది. దీంతో పాటు ఐటీ నేపథ్యంలో ఉండటంతో ఏయూ టీడీఆర్ హబ్ డీన్‌గా అనేక మంది పరిశోధక విద్యార్థులకు సీట్లు కేటాయింపుతో పాటు గైడ్స్‌ను కేటాయించడం జరిగింది. విద్యార్థులు కార్యాలయాల చుట్టు తిరిగే పనిలేకుండా వన్‌స్టాప్ సొల్యూషన్‌గా ఆన్‌లైన్‌లో పోర్టల్ ద్వారా వందశాతం పారదర్శకతో పక్రియ పూర్తిచేశాను. దీంతో పాటు వీసీ సార్ పర్యవేక్షణలో ఏయూ అలుమ్ని మీట్స్, సౌత్ ఇండియా వైస్ ఛాన్సులర్స్ మీట్, యూఎస్ ఎఫ్‌డీఏ మీట్, సీఎం ఏయూ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం, ఏయూ స్నాతకోత్సవం ఇలా అన్నింటా పారదర్శకతతో కూడిన సేవలు అందించి సక్సస్‌ఫుల్‌గా ఆ ఈవెంట్స్‌ను నిర్వహించడం జరిగింది. ఏయూ రిజిస్ట్రార్‌గా ఇలాంటి లక్ష్యాలు ఎన్నో నా ముందున్నాయి. వాటన్నింటినీ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సార్ పర్యవేక్షణలో సక్సస్‌ఫుల్‌గా నిర్వర్తించాలని భావిస్తున్నాను.



## అలా... గవర్నర్ ప్రశంస అందుకున్నా..

ఇటీవల రాష్ట్ర గవర్నర్ గౌరవ డాక్టర్ అబ్దుల్ నజీర్ గారిని ప్రత్యేకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా 40 నిమిషాల పాటు సుదీర్ఘంగా నా అకాడమిక్ ఎక్సలెన్స్ గురించి ఆయన తెలుసుకున్నారు. ప్రధానంగా నేను సాధించిన 32 పేటెంట్స్ పై ఆసక్తి కనభరిచారు. పలు పేటెంట్స్‌పై ఆరా కూడా తీశారు. ఆయా పేటెంట్స్‌లో నాకు నచ్చిన రెండు పేటెంట్స్ గురించి వివరించమని కోరారు. నేను విపులంగా వివరించిన అనంతరం చాలా సంతోషం వ్యక్తం చేశారు. నీకు ఎడ్యుకేషన్ పై పరిపూర్ణమైన అవగాహన ఉంది... పెద్ద స్థాయికి వెళతావంటూ అభినందించారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో 1000 పేటెంట్స్ మార్క్ రీచ్ అవుతావంటూ ఆయన కితాబివ్వడం ఎప్పటికీ మరువలేనిది.

## అభినందనల వెల్లువ..

రిజిస్ట్రార్‌గా అదనపు బాధ్యతలు తీసుకోవడంతో వర్సిటీ అభివృద్ధిపై నాకు మరింత బాధ్యత పెరిగింది. రిజిస్ట్రార్‌గా నేను నియమితున్ని కావడంతో పెద్ద ఎత్తున వర్సిటీ వర్గాలు అభినందలు తెలపడం ఆనందాన్ని ఇచ్చింది. వర్సిటీ ఉన్నతాధికారులు, ప్రిన్సిపాల్స్, డీన్స్, డైరెక్టర్స్‌తో పాటు వర్సిటీలోని అనేక విభాగాల హెచ్‌ఓడీలు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు ఇలా అందురూ పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు. వర్సిటీని అభిమానించే వ్యక్తులు, పూర్వ ఆచార్యులు, విద్యార్థులు కూడా అభినందనలు తెలపడం హర్షణీయం. వారందరి ప్రోత్సాహంతో వీసీ ప్రసాదరెడ్డి సార్ మార్గదర్శకత్వంలో ఏయూను ప్రగతి దిశగా నడిపించాలని ఆకాంక్షిస్తున్నాను. ఆ దిశగా అందరిని కలుపుకొని వెళ్లడంతో పాటు వర్సిటీ అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేయడం జరుగుతుంది.

## ఈ ఐదు అంశాలపైనే తక్షణ కార్యాచరణ

ఏయూ రిజిస్ట్రాగా వీసీ ప్రసాదరెడ్డి సార్ విజన్‌కు అనుగుణంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం అభివృద్ధికి బాటలు వేయడమే నా ముందున్న బాధ్యత. ప్రధానంగా ఐదు లక్ష్యాలు నా ముందు ఉన్నాయి. వాటిలో

**మొదటది** నాక్ పర్యటన. మరో నెలలో వర్సిటీలో నాక్ బృందం పర్యటించనుంది. దీనికి అనుగుణంగా వర్సిటీ యంత్రాంగాన్ని సన్నద్ధం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుంది.

**రెండవది** వరల్డ్ క్లాస్ యూనివర్సిటీగా ఏయూను తీర్చిదిద్దడం. ఇది రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సార్ డ్రీమ్. పలు సందర్భాల్లో ఏయూ గురించి ఆయన ప్రస్తావించినప్పుడు చెప్పింది ఇదే. పలు మీటింగ్‌లలో వీసీ ప్రసాదరెడ్డి సార్‌కు కూడా దీనినే సీఎం సార్ సూచించారు. దీంతో ఆయని ఆకాంక్షకు అనుగుణంగా ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని వరల్డ్ క్లాస్ వర్సిటీగా నిలిపేందుకే వీసీ సార్ సారథ్యంలో ప్రతి అడుగు ముందుకు వేయడం జరుగుతుంది. ఈ దిశగానే ప్రతి నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నాం.

**మూడవది** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో విద్యార్థులకు సొంత ఇంటి ఆదరణ ఉండాలి. దీనిపై ప్రధానంగా దృష్టిసారించడం



జరుగుతుంది. విద్యార్థులు సొంత పిల్లలుగా చూసుకోవాలన్నది వీసీ సార్ ఆకాంక్ష. ఇందుకు అనుగుణంగా అవసరమైన చర్యలన్నీ తీసుకోనున్నాం.

**నాల్గవది** ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది. ఈ దిశగా ఇప్పటికే ఏయూ ప్రత్యేక గుర్తింపు సాధించింది. రానున్న రోజుల్లో దీనిని మరింత ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నాను.

**ఐదవది** అడ్మినిస్ట్రేటీవ్ లైజనింగ్. దీనిలో భాగంగా వర్సిటీ ఉన్నతాధికారులు, ఉద్యోగులు, పరిశోధకుల మధ్య కొలాబరేషన్‌ను పెంపొందించడం జరుగుతుంది. వర్సిటీ అభివృద్ధిలో అందరిని భాగస్వాములుగా నిలుపుతాం.

## చదువే నా ఫ్యాషన్

తొలి నుంచి నాకు నేర్చుకునే తత్వం ఎక్కువ. అందుకే చదువును అర్హతగా కాకుండా ఒక ఫ్యాషన్‌గా ఫీల్ అవుతూ వచ్చాను. దీంతో టెన్త్, ఇంటర్, డిగ్రీ ఇలా అన్నింటా నా చదువు ఫస్ట్ క్లాస్ గానే సాగింది. చదువు విషయంలో నా తల్లిదండ్రుల ప్రోత్సాహం వెలకట్టలేనిది. వివాహం తరువాత కూడా నా చదువు కొనసాగింది. ఇంటర్ బీవీకే కాలేజీలో చదవగా, బీఎస్సీ ఓ ఏయూ అనుబంధం కళాశాలలో పూర్తిచేశాను. తర్వాత మరో ఐదు పీజీలను చేయడం జరిగింది. చదువును ఫ్యాషన్‌గా భావించడంతో బీఎస్సీ, ఎంసీఏ, ఎంఫీల్ , (కంప్యూటర్ సైన్స్), పీహెచ్‌డీ చేయడంతో పాటు ఎంబీఏ, ఎం.డిఐవి వంటి కోర్సులు చేయడం జరిగింది. కంప్యూటర్స్ సైన్స్ టెక్నాలజీలో పి.హెచ్.డి పూర్తి చేయడం జరిగింది. దీంతో పాటు రిలీజియస్‌పై ఉన్న ఆసక్తితో హిస్టరీ, ఫిలాసఫీ వంటి సబ్జెక్టుల పైనా కోర్సులు చేయడం జరిగింది. నిత్యం తెలుసుకోవాలనే ఇంట్రెస్ట్ ఉండటంతో అటు చదువుతో పాటు ఇటు రీసెర్చ్‌లోను నా జర్నీని కొనసాగింది. మా బ్యాచ్‌లో ఎంసీఏ చదివిన 30 మందికి గాను 29 మంది సాఫ్ట్‌వేర్ జాబ్‌లో స్థిరపడగా నేను ఒక్కడినే టీచర్ వృత్తిని ఎంచుకున్నాను. నా విద్యాభ్యాసం మొత్తంలో నేను 128 పబ్లిక్ ఎక్జామ్స్ ఎదుర్కోవడంజరిగింది. అమెరికాలోని డ్యూక్స్ యూనివర్సిటీ నుంచి 3600 డాలర్లు స్కారల్‌షిప్ కూడా పొందడం జరిగింది. పలు సబ్జెక్టులపై పట్టు సాధించాలనే కోరికే నా పరిశోధనలకు, పేటెంట్స్ సాధనలకు ప్రోత్సాహం.

# తారామండల్‌కు బెస్ట్ ఎమర్జింగ్ స్టార్ట్స్ అవార్డ్



**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్ ఆ-హబ్ ప్రారంభమైన తారమండల్ స్టార్టప్ సంస్థ బెస్ట్ ఎమర్జింగ్ స్టార్టప్ ఆఫ్ ది ఇయర్ 2023 అవార్డును సాధించింది. ఇటీవల హెడ్ స్టార్ట్ సంస్థ నిర్వహించి భారత్ పిఛిథాన్ 2.0 కార్య క్రమంలో పాల్గొని ఈ అవార్డును సాధించారు. స్పేస్ రంగంలో పనిచేస్తున్న తారమండల్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డి ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఇటీవల తన కార్యాయలయంలో తారమండల్ నిర్వాహకులు ఏ.వినీల్ జడ్సన్, డాక్టర్ డి.రాజేష్, డాక్టర్ ఎం . గౌతమ్, టి.నీలకంతేశ్వర రెడ్డి, ఎన్. రమ, జయలక్ష్మిలను అభినందించారు. విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తున్న ఆ హబ్ సీఈవో రవి ఈశ్వరపు సహకారాన్ని, కృషిని కొనియాడారు.

# విద్యే మనిషి అభివృద్ధి వారధి

**ఏయూ న్యూస్, అక్టోబర్ :** వ్యక్తి అభ్యున్నతికి, కుటుంబ స్థితిగతులను మార్చడానికి విద్య ఎంతో ఉప యుక్తంగా నిలుస్తుందని మారిషస్‌లో స్థిరపడిన భారతీయుడు దేవ దాలయ్య అన్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ఇటీవల ఆంధ్ర విశ్వ విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విశాఖ నుంచి మారిషస్ వలస వెళ్లిన తమ పూర్వీ కుల సంగ్రహ జీవిత ప్రస్థానాన్ని వివరిస్తూ రచించిన పుస్తకాన్ని ఏయూలోని అమెరికన్ కార్నర్ వేదికగా విష్కరించారు. ఈ సందర్భంగా దేవ్ దాలయ్య మాట్లాడుతూ 1885 లో తమ పూర్వీకులు విశాఖ నుంచి మానిషస్‌కు ఓడలో వలస వెళ్లిన విధానం.. అక్కడ స్థిరపడి అభివృద్ధి సాధించిన పరి స్థితులను వివరించారు. నేడు తమ కుటుంబ సభ్యులు ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో స్థిరపడి, విద్య, వైద్య, న్యాయ, వ్యాపార, రాజకీయ రంగాలలో రాణిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలయ్య కుటుంబ సభ్యుడు రాజన్న బాలయ్య, పుస్తక సహరచయిత ప్రదీప్ సేన్, ఏయూ ఆచార్యులు డి.వి.ఆర్.మూర్తి, ఈ.ఎన్. ధనుంజయ రావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వీసీ ప్రసాదరెడ్డితో దాలయ్య కుటుంబ సభ్యులు మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు.



# బాలికా దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ



**ఏయూ న్యూస్, అక్టోబర్ :** అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని కిడ్స్ క్రియేట్ పాఠశాల విద్యార్థులు స్వయంగా తీర్చిదిద్దిన పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఇటీవల ఆయని కార్యాలయంలో విద్యార్థులతో కలసి ఆవిష్కరించారు. బాలికల ప్రాధాన్యతను తెలిపే విధంగా అవగాహన ర్యాలీని నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ నెల 10న ర్యాలీని నిర్వహించనున్నట్లు పాఠశాల వైస్ ప్రిన్సిపల్, రొటేరియన్ మోదాంబిక వివరించారు. పోస్టర్లో ప్రచురించిన చిత్రాలను విద్యార్థులు స్వయంగా చిత్రికరించినట్లు వీసీ ప్రసాద రెడ్డికి వివరించారు. పాఠశాల స్థాయి నుంచి చిన్నారుల్లో సామాజిక అంశాలపై చైతన్యం, అవగాహన కల్పించడ వలన వారు మంచి పౌరులుగా ఎదగడం సాధ్యపడుతుందన్నారు. ఈ దిశగా కిడ్స్ క్రియేట్ స్కూల్ సేవలందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్ వినయ్ గాంధీ, రజియా సుల్తానా, మీన తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో ఏయూ అభివృద్ధి

## ఐసీఎస్ఎస్ఆర్ డైరెక్టర్ వై.రమేష్



**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం అభివృద్ధి ప్రగతి పథంలో జరుగుతుందని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్) డెరైక్టర్, ఏయూ పూర్వవిద్యార్థి వై.రమేష్ అన్నారు. ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ఆయన సందర్శించారు. ముందుగా ఏయూ గ్రంథాలయ విభాగం , ప్రభుత్వపాలన, రాజనీతిశాస్త్ర విభాగాల్లో విద్యార్థులు, పరిశో ధకులను ఉద్దేశించి ప్రసంగించారు. పరిశోధన పత్రాల ప్రచురణలో, పోస్ట్ డాక్టర్టల్ గ్రాంట్స్, ఫారిన్స్ ట్రావెల్ గ్రాంట్, డాక్టరల్ ప్రోగ్రామ్స్, రీసెర్చ్ ప్రాజెక్టులు మంజూరు చేయడం వంటి అంశాలను విఫులంగా వివరించారు. ఏయూలోని స్టార్టప్, ఇంక్యుబేషన్ కేంద్రాలను, అభివృద్ధి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఏయూ సిబ్, ఎలిమెంట్, అల్గారిథమ్, ఆ-హబ్ లను సందర్శించారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డితో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వై.రమేష్ మాట్లాడుతూ ఏయూని నూతన శిఖరాలకు తీసుకువెళ్లే దిశగా జరుగుతున్న పాలనా పరమైన కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున ఆయన్ను వీసీ ఆయన్ని సత్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్స్, డాక్టర్ జి.వీర్రాజు, డాక్టర్ వి.ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆలోచన విధానాలు ఆచరణలో చూపించాలి

## వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి పిలుపు

**ఏయూ న్యూస్, అక్టోబర్ :** గాంధీజి ఆలోచన విధానాలను యువత అలవర్చుకోవడంతో పాటు ఆచరణలో చూపించాలని ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి అన్నారు. గాంధీ ఆధ్యాయన కేంద్రంలో ఏర్పాటు 'ఎమర్జింగ్ గ్లోబల్ ఆర్డర్-రెలెవన్స్ ఆఫ్ గాంధీయన్ థాట్స్" అనే రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ఇటీవల అయినా ప్రారంభించారు. తొలుతా అతిథులతో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. నేడు ప్రపంచంలో చోటు చేసుకుంటున్న అనేక పరిణామా లను నిశ్చలంగా గమనించాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. గాంధీ ఆలోచనల ద్వారా అనేక సవాళ్లకు, సమస్యలకు జవాబు దొరుకుతుందని అన్నారు. గాంధీ గారి జీవితం మానవాళికి ఒక మంచి సందేశం ఇచ్చిందని ముఖ్యంగా మనిషి అహంకారాన్ని విడనాడితే ఎటువంటి విజయాలు సాదించవచ్చో తెలియ జేస్తుందని అన్నారు. మన ఆలోచన విధానమే: మన సామార్థ్యాన్ని పెంచు తుందని దానికి నిజమైన నిదర్శనం గాంధీ గారని అన్నారు. గాంధీ గారి జీవితంలో ఎన్నో ఇబ్బందికర సంఘటనలు, అవమానకర సంఘటనలు జరిగాయని కానీ ఆయన ఎక్కడ నిరుత్సాహానికి గురికాలేదని అదే ఆయన విజయాలకు కారణమని అన్నాడు. అందుకే ఆయన్ని నేడు ప్రపంచం



గ్లోబల్ హీరోగా కొలుస్తుందన్నారు. వి.ఐ.టి. ఏపి స్కూల్ అప్ లా డీసీ ఆచార్య బెనర్జీ చిక్కా మాట్లాడుతూ గాంధీజీ ఆలోచనలు :- నిరంతరం దేశ ఐక్యతను, దేశ అభ్యున్నతిని కాంక్షించే విధంగా ఉండటం వలన ఆయన నేడు ప్రపంచానికే ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అదే విధంగా నేడు ఆంధ్ర యూనివర్సిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు కేంద్ర బిందువుగా ఉందని దీనికి కారణం వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి కృషేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ విధానంలో గ్రీస్ నుండి గ్లోబల్ పీస్ అంటాసిడర్ రానీయ లాంబీ మరియు ఆస్ట్రేలియా నుండి గాంధీ ఎక్సపర్మెంట్స్ ఫౌండర్ మార్గరెట్ హెపోర్త్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భం గా సదస్సు వివరాలతో కూడిన సావనీర్‌ను వీసీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గాంధీ అధ్యయన కేంద్ర డైరెక్టర్ ఆచార్య కె.సీతమాణిక్యం , ఆచార్య టి. సోభశ్రీ, మీడియా రిలేషన్స్ డైరెక్టర్ ఆచార్య చల్లా రామకృష్ణ, పలువురు డీన్లు, విభాగాల అధిపతులు, విద్యార్థులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ యోగ విలేజ్

## నాలుగు దశాబ్దాల ప్రజాసేవలో

భవిష్యత్ సమాజ అవసరాలకు అనుగుణంగా సరికొత్త ఆలోచనలు చేయడంలో.. వాటికి కార్యరూపం ఇవ్వడంలో.. ఆంధ్ర విశ్వవిద్యాలయానిది ప్రత్యేక ఒరవడి. దశాబ్దాల క్రితమే న్యూక్లియర్ సాంకేతికత విశిష్టతను గుర్తించి న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగానికి బాటలు వేయడం, వ్యాపార రంగంలో నూతన పోకడలను అందుకునే విధంగా ఆసియాలోనే తొలిసారి ఎంబీఏ కోర్సును ప్రవేశపెట్టడం వంటివి ఈ 98 ఏళ్ల చారిత్రక విశ్వవిద్యాలయం చేసిన భవిష్యత్ ఆవిష్కరణలో కొన్ని. దాదాపు 4 దశాబ్దాల క్రితం వర్సిటీ అందుబాటులోకి తెచ్చిన యోగా గ్రామం కూడా ఆ కోవకే చెందినదే. యువతకు ఉన్నత విద్యతో పాటు మానసిక ప్రశాంతత, శరీర ధారుఢ్యం ముఖ్యమని భావించిన ఆంధ్ర విశ్వవిద్యాలయ పాలకులు 1985లోనే యోగా గ్రామాన్ని నిర్మించారు. నాలుగు దశాబ్దాలుగా ఈ యోగా, ధ్యాన కేంద్రం వేల మందిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడంతో పాటు వందల మంది నిపుణులైన శిక్షకులను తయారు చేసి యోగాకు అంతర్జాతీయ ఖ్యాతి పెంచడంలో విశిష్ట పాత్ర పోషించింది. ప్రస్తుతం మరో ముందడుగు వేసి ప్రజా ఆరోగ్యానికి నేరుగా బాటలు వేస్తోంది. ఈ నేపథ్యంలో ఏయూ యోగ విలేజ్ ద్వారా జరుగుతున్న కార్యకలాపాలపై ఏయూ లుక్స్ ప్రత్యేక కథనం.

కె.పూజిత, ఎమ్.చందన
ఏయూ జర్నలిజం విభాగ సీనియర్ విద్యార్థినిలు





## ఇదీ యోగా విభాగ చరిత్ర

**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగా అండ్ కాన్షిస్‌నెస్ విభాగానికి నాలుగు దశాబ్ధాల చరిత్ర ఉంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిన యోగా ప్రాముఖ్యతను 80వ దశకంలోనే గుర్తించిన ఆంధ్రవిశ్వవిద్యాలయ పాలకులు ప్రత్యేక విభాగంగా యోగాను ప్రారంభించారు. ఏయూకు ఆచార్య కోనేరు రామకృష్ణరావు వీసీగా ఉన్న సమయంలో ఈ ఆలోచన కార్యరూపం దాల్చింది. ఇలా 1985లో ఆంధ్రా యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ ఆవరణంలో విశాఖ సాగరతీరాన ఈ యోగా సెంటర్ ఆవిర్భవించింది. సుందరమైన విశాఖ సాగర తీరాన కోలువైన దీనిని తొలినాళ్లలో "యోగా విలేజ్" పిలిచేవారు. అనంతరం1992లో యోగాలో మూడు నెలల సర్టిఫికేట్ ప్రోగ్రామ్ ప్రవేశపెట్టారు. తరువాత, పోస్ట్-గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ యోగా ప్రోగ్రామ్ 1993-94లో ప్రవేశపెట్టబడింది. అప్పటి నుంచి దాదాపు 60 మంది విద్యార్థులతో ఇది విజయవంతంగా నడుస్తోంది. యోగాలో స్వల్పకాలిక ప్రోగ్రామ్‌కు పెరుగుతున్న డిమాండ్‌తో డిపార్ట్‌మెంట్ 2006 సంవత్సరంలో ఆరు నెలల డిప్లొమా ఇన్ యోగా ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. అనంతరం యోగ విలేజ్ 2010లో పూర్తి స్థాయి డిపార్ట్‌మెంట్‌గా ఆవిర్భవించింది. 2012-13 విద్యా సంవత్సరం నుంచి డిపార్ట్‌మెంట్ ఆఫ్ యోగా ద్వారా ఎంఏ యోగా కోర్సును అందుబాటులోకి తెచ్చారు. ఈ యోగా విభాగం ద్వారా వివిధ కోర్సులు చేసిన విద్యార్థులు దేశంతో పాటు అంతర్జాతీయంగా అనేక దేశాల్లో ప్రముఖ యోగా శిక్షకులుగా సేవలు అందిస్తున్నారు. 2017 విద్యా సంవత్సరం నుంచి ఈ విభాగం పీహెచ్‌డీ ప్రవేశాలను సైతం కల్పిస్తోంది.






## ప్రతి వారం ఉచిత ప్రకృతి వైద్య శిబిరం

నగరవాసులకు అందిస్తున్న సేవల్లో భాగంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రతి వారం పలు అనారోగ్య సమస్యలకు ఆయుర్వేధ చికిత్సను అందుబాటులోకి తెచ్చింది. గత ఏడాది డిసెంబర్ నుంచి వర్సిటీ యోగా విభాగంలో ప్రతి వారం ప్రత్యేక శిబిరం ద్వారా ఈ సేవలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా విశాఖ కింగ్ జార్జ్ హాస్పటల్‌లో సుదీర్గకాలంగా రోగులకు వైద్య సేవలు అందించి పదవీ విరమణ చేసిన ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ కె.ఈశ్వర్‌కుమార్ నేతత్వంలో విభాగం ఈ శిబిరాలను నిర్వహిస్తోంది. రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన ఔషధాలు సూచిస్తున్నారు. ప్రతి వారం నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని నగరవాసులు పెద్ద ఎత్తున వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారు. రాష్ట్రంలోని మరే విశ్వవిద్యాలయంలో లేనివిధంగా 98 ఏళ్ల చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఆంధ్రవిశ్వవిద్యాలయం ఈ ఆయుర్వేధ వైద్య శిబిరాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఆయుర్వేధ వైద్యాన్ని ఏయూ ద్వారా ప్రజలకు చేరువచేయాలనే ఆకాంక్షతో ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సూచనల మేరకు ఏయూ యోగా విభాగం ద్వారా ఈ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు సెంటర్ డైరెక్టర్ ఆచార్య ఓఎస్‌ఆర్‌యూ భానుకుమార్ వెల్లడించారు. ఇప్పటి వరకు 400 మందికి పైగా నగర వాసులు ఈ సేవలను వినియోగించుకున్నట్లు తెలిపారు. ఇందులో 32 శాతం మంది ఆర్థరైటిస్, 20 శాతం జీర్ణకోశ సంబంధిత, 16 శాతం చర్మ సంబంధిత, 15 శాతం మానసిక సంబంధ సమస్యలపై చికిత్స పొందినట్లు తెలిపారు.



## యోగా ఆవశ్యకత ఇలా..

మనిషి మేధస్సు పెరగడానికి, మానసిక ప్రశాంతత పొందేందుకు యోగా, ధ్యానం వారధిగా పనిచేస్తాయి. సమయ పాలన లేకుండా తీసుకొనే ఆహారం, కొవ్వు పదార్థాలు అధికంగా ఉండే ఆహారాన్ని భుజించడం, తద్వారా బరువు పెరగడం వంటివి అనేక అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నాయి. నిత్యం మనిషి శరీరాన్ని పట్టిపీడిస్తుంటాయి. దీని అనుభందంగా ఒత్తిడి, అలసట కారణంగా చర్మ, శ్వాస సంబంధిత వ్యాధులు కూడా ప్రబలుతుంటాయి. ఇవే కాకుండా నేటి సమాజంలో మధుమేహం, ఆయాసం, కీళ్లనొప్పులు వంటి సమస్యలు సాధారణంగా మారుతున్నాయి. ఇలాంటి సమస్యల నుంచి ఉపశమనానికి యోగా చక్కటి మార్గమని అంతర్జాతీయంగా నిరూపితమయ్యింది. దీంతో అనేక మంది యోగా ఆవశ్యకతను గుర్తిస్తున్నారు. యోగ ద్వారా జరిగే లబ్ధిని గుర్తించి శిక్షణ పొందుతున్నారు. రోగాలు లేని ప్రశాంతమైన జీవనానికి మార్గాలు వేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో యోగా విశిష్టతతో పాటు ఆవశ్యతకను నాలుగు దశబ్ధాల క్రితమే గుర్తించిన ఆంధ్రవిశ్వవిద్యాలయం దర్శనిక పాలకులు 1985లోనే ఏయూలో యోగా సెంటర్ సేవలను ప్రారంభించారు. దీంతో విశాఖ నగరంతో పాటు అనే ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు, విద్యార్థులు ఇక్కడ నిర్విరామంగా సేవలు అందుతున్నాయి.





## త్రివిధ దళాల కోసం ప్రత్యేక కోర్సులు

ఆంధ్రా విశ్వవిద్యాలయం డిఫెన్స్ ఉద్యోగుల సేవల కోసం (నేవీ, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ మొదలైనవి) యోగా ప్రోగ్రామ్‌లలో సర్టిఫికేట్, డిప్లొమా కోర్సులు అందించే విభాగాల్లో ఒకటిగా యోగా విభాగం నిలిచింది. 2020 నుంచి ఇప్పటి వరకు నాలుగు బ్యాచ్‌లు డిపార్ట్‌మెంట్ నుంచి రిలీవ్ అయ్యారు. ఇందులో వందల మంది డిఫెన్స్ ఉద్యోగులు శిక్షణను అందిపుచ్చుకున్నారు. కోవిడ్-19 విజృంభన సమయంలో సైతం యోగా విభాగం ఆన్‌లైన్ ప్రోగ్రామ్‌ల ద్వారా అనేక సర్టిఫికేట్ కోర్సులను అందించింది. ప్రాణాయామం పై ఆన్‌లైన్ యోగా కార్యక్రమాలు, మహిళలకు యోగా, సాధారణ ఆరోగ్యానికి యోగా, PCOD కోసం యోగా, మెడ , వెన్నునొప్పిల కోసం యోగా, విద్యార్థులకు యోగా శిక్షణ కార్యక్రమం, పోషకాహారం, రోగనిరోధక ఆహారాలపై ప్రకృతి వైద్యంపై ప్రత్యేక ప్రోగ్రామ్‌లు నిర్వహించింది. దీంతో పాటు ఆన్‌లైన్ డిప్లొమా ఇన్ యోగా (6 నెలల వ్యవధి) కోర్సును యోగా విభాగం గత కొన్నేళ్లుగా విజయవంతంగా నిర్వహిస్తోంది.



## 20 ఏళ్లుగా ప్రకృతి వైద్యం...

ఏయూ యోగా విభాగం 20 ఏళ్లుగా ప్రకృతి వైద్యం అందిస్తోంది. వ్యాధిని నివారించడం, శరీరానికి ఉపశమనం కలిగించడం, శారీరక సామర్థ్యాన్ని పెంచడంపై ప్రత్యేక శిబిరాల ద్వారా సేవలందిస్తూ ప్రజారోగ్యానికి బాటలు వేస్తోంది. దీనిపై అవగాహన కల్పించేందుకు, ప్రకృతి వైద్యం ద్వారా కలిగే లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దశాబ్ధాలుగా విశేషమైన కృషి చేస్తోంది. డీజెనరేటివ్ డిసీజస్ కోసం యోగా థెరపీ క్యాంపులు, మహిళలు, పిల్లలకు కోసం ప్రత్యేక శిబిరాలు, వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించిన క్యాంపులు, వివిధ ఆరోగ్య సమస్యలపై డైట్ , న్యూట్రిషన్ క్యాంపులు, ఆక్యుప్రెషర్ క్యాంపులు మొదలైనవి ఇక్కడి నిత్యం కొనసాగుతున్నాయి. విద్యార్థులు , సిబ్బందిలో చదివే అలవాటును పెంపొందించడానికి, యోగా విభాగం లైబ్రరీ సేవలను అందిస్తోంది. లైబ్రరీలో యోగా, సంస్కృతం, ఫిలాసఫీ, సైకాలజీ, అనాటమీ, ఫిజియాలజీ, నేచురోపతి, న్యూట్రిషన్, ఆల్టర్నేటివ్ థెరపీలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. దీంతో పీరియాడికల్స్, జర్నల్స్, వార్తాపత్రికలు, అట్లాస్, ఆడియో టేపులు , విలాసవంతమైన లైబ్రరీ అందుబాటులో ఉన్నాయి.

**- ఆచార్య భానుకుమార్,** డైరెక్టర్, ఏయూ యోగా సెంటర్

## విస్తృతంగా శిక్షణ శిబిరాలు...

యోగ విభాగంలో కేవలం తరగతులు నిర్వహించడం మాత్రమే కాకుండా ఉచిత వైద్య శిబిరాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. నగర వాసులకు ఉచిత యోగా శిక్షణ వంటివి కూడా జరుగుతున్నాయి. ప్రతి శనివారం కర్మయోగ, నిష్కామ కర్మ వంటి కార్యక్రమాలలో పాల్గొని నీటిని పరిరక్షించడం, తరగతులను శుభ్రపరచడం వంటి పనుల్లో విద్యార్థులమంతా భాగస్వాములు అవుతున్నాం. అన్ని రకాల శారీరక సమస్యలకు ఆయుర్వేద చికిత్సను కూడా అందిస్తున్నాము. మాలో స్ఫూర్తినింపే అనేక రకాల కార్యక్రమాలకు ఏయూ యోగా విభాగం వేదికగా నిలుస్తోంది. దీంతో ఏయూలో యోగా కోర్సును చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. యోగాలో నాకు తెలియనే అనేక విషయాలను ఇక్కడ నేర్చుకోవడం జరిగుతోంది. యోగా క్రియల్లో ఎన్నో రకాలు, వాటి ఎన్నో వ్యత్యాసాలు ఉన్నాయి. వాటి అన్నింటిపైనా పట్టుసాధించే దిశగా అభ్యాసనం సాగుతోంది.

**- యశ్వంత్, ఏఎం యోగా**



## యోగాతో ఎన్నో ఉపయోగాలు...



యోగా వలన ఎన్నో రకాల మానసిక, శారీరక ఉపాయోగాలు ఉన్నాయి. యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు. మనిషి శరీరం దాని క్రియలను అత్యంత సమర్థవంతంగా నిర్వర్తించేలా చేస్తుంది. ఇందులో ప్రతి వ్యాయామానికి ఒక ప్రత్యేక పాత్ర ఉంది. వాటి ద్వారా ఎన్నో రకాల శారీరక సమస్యలను నివారించవచ్చు. ఎలాంటి ఔషదాలు, ఒత్తిడి లేకుండా యోగా వలన శారీరక, మానసిక ఆరోగ్యం ఎంతగానో మెరుగుపరుచుకోవచ్చు. ఎంఏ ప్రోగ్రాంలో బాగంగా ఈ తరహా అనేక రకాల శిక్షణలు అందిస్తున్నారు. థియరీతో పాటు ప్రాక్టికల్‌గాను మంచి నైపుణ్యాన్ని అందిపుచకోగలుగుతున్నాం. కేంద్రంలో జరిగే ప్రత్యేక శిబిరాల ద్వారా నగర వాసులకు యోగ తరగతులు చెబుతూ మా సామర్థ్యాన్ని మరింత మెరుగు పరచుకుంటున్నాం.

**- పవన్, ఏంఏ యోగా**



## ఆహ్లాదకరమైన వాతావరణంలో...

ఏయూ యోగా విభాగం సముద్రానికి ఆనుకొని ఉండటం వలన చుట్టూ ఉన్న వాతావరణం, పర్యావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటాయి. దీంతో ఈ యోగా కేంద్రంలో శిక్షణ పొందడం ఓ మరపురాణి అనుభూతి. తరగతులను కేవలం బోధించడమే కాకుండా వాటిని ఆచరణాత్మకంగా కూడా ఇక్కడ నేర్పిస్తారు. ప్రతిరోజు ఉదయాన్నే మా తరగతులు యోగా శిక్షణతో ప్రారంభమవుతాయి. అంతేకాకుండా యోగా కి సంబంధించి ఏ రకమైన ఆహార పదార్థాలను తీసుకోవాలని కూడా సూచిస్తారు.

**- విద్య అన్నపూర్ణ**

## ఔషదాలతో పనిలేని వైద్యం..

ఏయూ యోగా విభాగం ద్వారా కేవలం యోగ తరగతులు మాత్రమే కాకుండా నాచురల్ థెరపి వంటి ఎన్నో కొత్త కోర్సులను, శిక్షణలను అందిస్తున్నారు. కేవలం పీజీ కోర్సులు మాత్రమే కాకుండా సర్టిఫికెట్ కోర్సులు పీజీ డిప్లమా కోర్సులు కూడా ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. యోగ వలన ఎటువంటి ఔషధాలతో పని లేకుండా ఎన్నో రకాల మానసిక, శారీరక రుగ్మతలను నయం చేయవచ్చు. అంతర్జాతీయంగా జరిగిన ఎన్నో అధ్యాయనాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఏయూలో ఎంఏ యోగా చేయడం ద్వారా మంచి నైపుణ్యాన్ని, శారీక సామర్థ్యాన్ని సాధిస్తున్నాం. ఆసనాలపై పట్టుసాధించడం ద్వారా వివిధ శారీరక సమస్యలకు ఉపశమనాన్ని తెలుసుకుంటున్నాం.

**- యామిని, ఏంఏ యోగా**





# విహారంలో విజ్ఞానం

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చరిత్ర , పురావస్తు విభాగాల విద్యార్థుల ఎడ్యుకేషన్ టూర్ ఆసక్తికరంగా జరిగింది. ఈ ఎడ్యుకేషనల్ టూర్‌లో 40 మంది విద్యార్థుల బృందంతో పాటు ముగ్గురు రీసెర్చ్ స్కాలర్స్, విభాగాధిపతి ఆచార్య మధుసుదన్‌రావులు పాల్గొన్నారు. ఆయా విభాగాల అందించే సిలబస్‌లో భాగంగా ఏటా విద్యార్థులను ఎడ్యుకేషనల్ టూర్‌కు తీసుకెళ్లె విషయం తెలిసింది. ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో చారిత్రాత్మక విజయనగర సామ్రాజ్య రాజధాని 'హంపి' (కర్ణాటక)ని విద్యార్థులు సందర్శించారు. దీంతో తుంగభద్ర నదీ పరివాహన ప్రాంతంలో ఉన్న దేవాలయాలు, శిల్పకళా సంపదలను విద్యార్థులు ప్రత్యేక్షంగా వీక్షించారు. 3 రోజుల సాగిన ఈ విహార.. విజ్ఞాన యాత్ర వారి జీవితంలో మరిచిపోలేని మధుర జ్ఞాపకాలను నింపిందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో వారి టూర్ అనుభవాలతో పాటు విజ్ఞానాన్ని పెంచిన ఆయా అంశాలపై వారి మధురానుభూతులను 'ఏయూ లుక్స్'తో పంచుకున్నారు. ఆయా వివరాలు వారి మాటల్లోనే...

వాసిరెడ్డి మోహన్, ఎమ్.భావన
ఏయూ జర్నలిజం విభాగ సీనియర్ విద్యార్థులు



## హంపి విజ్ఞానానికి వారధిగా నిలిచింది



డాక్టర్ మధుసూదనరావు,
చరిత్ర, పురావస్తు విభాగాధిపతి

ప్రపంచ వారసత్వ సంపదగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన హంపి ప్రత్యేక గుర్తింపు పొందింది. ఇప్పటికే యునెస్కో వంటి సంస్థలు ఇక్కడి విశిష్టతను గుర్తించాయి. దీంతో ఈ ప్రాంతం మనదేశంలో ప్రాచీన శిల్పకళా సంపదకు, సాహిత్యానికి ప్రతీకగా నిలిచింది. ఈ ఏడాది విద్యార్థులను ఈ ప్రాంతానికి ఎడ్యుకేషనల్ టూర్‌లో భాగంగా తీసుకెళ్లడం జరిగింది. దీంతో ఈ ప్రదేశం పర్యటన ద్వారా విద్యార్థులు ఎంతో విజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నారు. అక్కడి శిల్పకళా సంపదను, సాహిత్యాన్ని ఆసక్తిగా తెలుసుకున్నారు. అక్కడి నాగరికతతో కూడి విజ్ఞానాన్ని పెద్ద ఎత్తున ఆస్వాధించారు. దేశ భాషలందు తెలుగులెస్స అని తెలుగు విశిష్టతను కొనియాడిన శ్రీకృష్ణదేవరాయులు అత్యంత ప్రజాధారణ పొందిన రాజుగా ప్రసిద్దికెక్కిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయని సామ్రాజ్య రాజధాని అయిన హంపిని సందర్శించడం అందరిలోను ఆనందాన్ని నింపింది. రాజధాని నగరమైన హంపి వాస్తు శిల్పకళకు, ద్రావిడ, ఇండో ఇస్లామిక్ శైలితో కూడిన ప్రత్యేకమైన నిర్మాణ సమ్మేళనానికి ప్రతీకగా నిలుస్తుంది. విజయనగరం సామ్రాజ్యంలోని కళాత్మకతకు, నిర్మాణ విజయాలకు నిదర్శనంగా నిలుస్తుంది. 3 రోజుల పాటు సాగిన ఈ టూర్‌లో విద్యార్థులందరూ అక్కడ స్మారక చిహ్నాలు, దేవాలయాలు, రాతి శిల్పాలు, ఏకశిలా నిర్మాణాలు, మండపాలు, గోపురాలు, పుష్కరిణి, రాజగోపురం, ఆనాటి బజార్లు, గజ శాలలు, అశ్వ శాలలు వాటి అన్నింటిని ఆసక్తిగా తిలకించారు. చారిత్మక ఆందనాలను వీక్షిస్తూ, విజ్ఞానాన్ని పెంచుకున్నారు. హంపి ప్రాంతంలో ఉన్న విరూపాక్ష దేవాలయం, విట్టల దేవాలయం, అచ్యుతరాయ ఆలయం, హేమకూట కొండ దేవాలయాలు, హజార రామ దేవాలయం, కృష్ణ దేవాలయం, భూగర్భ శివాలయం, పట్టాభిరామ దేవాలయం, మహా నవమిదిబ్బలను సందర్శించి వాటి విశిష్టతలను తెలుసుకున్నారు..

## చరిత్రకు ప్రతిబింభం ఆ ప్రదర్శనశాల



మేము పర్యటనలో భాగంగా కమలాపూర్ ప్రదర్శనశాలను సందర్శించడం జరిగింది. ఆ ప్రదర్శనశాలలో తాళపత్ర గ్రంధాలు, రాగి పలక శాసనాలు, బంగారం, రాగి నాణేలు, మట్టి కుండలు, రాయులవారు వాడిన యుద్ధ ఆయుధాలు, ఇంకా ఎన్నో పొందుపరిచారు. అవి చూస్తుంటే పూర్వంలో మన శిల్పకళ సంపద ఎంతో సుందరమైందని అర్థమవుతోంది. బహమనీ సుల్తానుల దాడిలో ధ్వంసమైన ఎన్నో విగ్రహాలను ఆ ప్రదర్శనశాలలో భద్రపరిచారు. వాటిని వీక్షించడం ఓ అద్భుత ఘట్టం.

– బ్రహ్మం, విద్యార్థి



## ఆ సంగీతంలోని అనుభూతి.. వెలకట్టలేనిది



విజయనగర సామ్రాజ్యానికి రాజధాని హంపి నగరం. ఇది నిర్మాణ వారసత్వాన్ని కలిగి ఉంది. విట్టల దేవాలయంలో స్తంభాల నుండి సహజ సంగీతం మనం వినవచ్చు. ఆ సంగీతం మొదటిసారి విని అనుభవం చెంది నప్పుడు నేను వేరే లోకంలో ఉన్నానేమో అనే అనుభూతి కలిగింది. హజార రామ మందిరంలో రామాయణ కథను చాలా చక్కగా చెక్కించారు. అవి చూసిన తర్వాత రామాయణ కథను స్వయంగా నా కళ్ళతో నేను చూసిన అనుభవం పొందాను. నిజంగా రాముడు సీత నా కళ్ళ ముందు తిరిగే అనుభూతి చెందాను. యుద్ధ సన్నివేశాలు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చక్కగా చెక్కించారు. – సుచిత్ర, విద్యార్థిని

## ఆచరణాత్మక పరిజ్ఞానం ఉన్న శిల్పులు..



సామ్రాజ్యపు కళాకారులు గొప్ప ఆచరణాత్మక ప్రరిజ్ఞానం ఉన్న శిల్పులని నేను గమనించాను. వారు వారి కళ అనే ఉలితో, సమ్రాజ్యాన్ని ఎంతో చక్కగా తీర్చిదిద్దారు. అష్టదిగ్గజాలు వారి కవిత్వంతో మహారాజునే కాకుండా ఆ రాజ్యంలో ప్రజలను కూడా సరైన దారిలో నడిపించారు. నిర్మాణాల విషయానికొస్తే ఎటువంటి యంత్రాలు, పరిజ్ఞానం, శాస్త్ర విజ్ఞానం లేని రోజుల్లో ఇంతటి పెద్ద నిర్మాణాలు నిర్మించడం ఒక అద్భుతం. వాటిని చూస్తుంటే మన పూర్వీకులు ఎంత గొప్పగా బ్రతికేవారో అనే విషయం బోధపడుతుంది. చారిత్రాత్మక ప్రదేశాన్ని సందర్శించడం అనేది జ్ఞానోదయం , విద్యా అనుభవంగా ఉంటుంది. ఇది భూతకాలంలో జరిగిన సంఘటన గురించి లోతైన అవగాహన పెంచుతుంది.

– స్నేహ, విద్యార్థిని

## విరూపాక్ష దేవాలయం, ఒక అద్భుతం...



హంపి వద్ద, మేము దాదాపు 15 ప్రదేశాలను సందర్శించాం. వీటిలో అత్యంత ప్రసిద్ధమైన విరూపాక్ష దేవాలయాన్ని సందర్శించాం. శిల్పి, "లక్కన్ దనదేష" ఉలి నుండి అద్భుతం బయటపడింది. గర్భగుడి కి సూది రంధ్రం వంటిది ఏర్పాటు చేశారు. ఆ రంధ్రం నుండి గాలిగోపురం, గర్భ గుడిలో తలక్రిందులుగా ప్రతిబింబిస్తుంది. విట్టల ఆలయ సముదాయం, రాతి రథం, ఏకశిలా విగ్రహాలు, లోటస్ ప్యాలెస్, ఏనుగు ఆలయం మొదలైనవి అద్భుతంగా ఉన్నాయి. మేము మాతంగి కొండను అధిరోహించడం జరిగింది. అది మా యాత్రలో అత్యంత ఉత్తేజకరమైన భాగం. కొండపై నుండి హంపి మొత్తం కనిపిస్తుంది

– సింధు, విద్యార్థిని



# నూతన మెస్, వసతిగృహం ప్రారంభం

**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు నూతనంగా ఏర్పాటు చేసిన భోజనశాలను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్తనారాయణ రెడ్డితో కలసి ఇటీవల ప్రారంభించారు. శివాజిపాలెంలో నూతనంగా నిర్మించిన ఆరెంజ్ హాస్టల్‌కు అనుసంధానంగా దాదాపు 40 లక్షల వ్యయంతో మెస్ ను అభివృద్ధి చేశారు. ఒకే పర్యాయం 250 మంది విద్యార్థులు కూర్చుని భోజనం చేసే సామర్థ్యం ఈ మెస్‌కు ఉంది. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. శశిభూషణ రావు, పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. దీంతో పాటు ఇటీవల ఆధునీకరించిన ఎస్‌కేడీ వసతిగృహాన్ని వీసీ ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి ఆ వసతిగృహంలో గదులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాసరావు, వార్డెన్ ఆచార్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యవంతమైన సమాజంతో దేశాభివృద్ధి



**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆరోగ్యవంతమైన సమాజంతో దేశాభివృద్ధి సాధ్యపడుతుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద్ రెడ్డి అన్నారు. ఇటీవల ఏయూ వైద్యశాలలో ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఉద్యోగులు, విద్యార్థులు తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకునే విధంగా ఆరోగ్యసేవలు అందించాలన్నారు. ఆరోగ్య వంతులు ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వికసిస్తుందన్నారు. అనంతరం ఆయన వైద్య శిబిరంలో వివిధ పరీక్షలు చేయించుకు న్నారు. ఈ కార్యక్రమంలో లీ హెల్త్ డొమైన్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఎ.లీలారాణి, టి.రజిని కుమారి, టి.ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థులకు, సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు.

# మహాత్ముడికి ఏయూ ఘన నివాళి

## పూలమాల వేసి నివాళుర్పించిన వీసీ ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, అక్టోబర్ :** గాంధీ మహాత్ముడి 154వ జయంతిని పురస్కరించుకొని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆయనకు ఘనంగా నివాళులు అర్పించింది. వర్సిటీ సెంట్రల్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీస్ సమీపంలో ఉన్న మహాత్ముడి విగ్రహానికి వర్సిటీ ఉన్నతాధికారుల సమక్షంలో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశం కోసం గాంధీజీ చేసిన సేవలను, త్యాగాలను గుర్తు చేశారు. భారత దేశానికి గాంధీ పుట్టిన దేశంగా కూడా ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఉందన్నారు. నేటి యువత మహాత్ముడి మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య కె.సమత, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్లు, భాగాధిపతులు, ఆచార్యులు, పలువురు ఉన్నతాధికారులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వరల్డ్ క్లాస్ నిర్మాణాలు దిశగా నైపుణ్యం పెంచుకోవాలి

## వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి, ఘనంగా వరల్డ్ ఆర్కిటెక్చర్ డే వేడుకలు



**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్కిటెక్చర్ విభాగ విద్యార్థులు వరల్డ్ క్లాస్ నిర్మాణాలు చేపట్టే దిశగా నైపుణ్యాలు పెంచు కోవాలని ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి అన్నారు. వరల్డ్ ఆర్కిటెక్చర్ డే సందర్భంగా ఇటీవల ఏయూలోని వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించారు. ఏయూ ఆర్కిటెక్చర్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వీసీ ప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా మాట్లాడారు. సాంకేతికంగా ప్రపంచం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. సేవా రంగంతో పాటు నిర్మాణం, పారిశ్రామిక, స్పేస్ రంగాల్లో సాంకేతికాభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్ అవసరాలు, ఆవిష్కరణలకు అనుగుణంగా విద్యార్థుల ఆలోచనలు ఉండాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్కిటెక్చర్ రంగంలో అద్భుతాలు జరుగుతున్నాయన్నారు. ఆర్కిటెక్చర్ ఇంజినీర్లు సృజనాత్మకతతో కూడిన భవనాల నిర్మాణంతో సత్తా చాటుతున్నారన్నారు. ఆ దిశగా ఏయూ విద్యార్థులు కూడా నైపుణ్యం సాధించాలని ఆకాంక్షించారు. క్రియేటివిటీతో కూడిన నైపుణ్యం, వినూత్నమైన ఆలోచనలు ఈ రంగంలో స్థిరపడే యువతకు అవసరమన్నారు. 98 ఏళ్ల చారిత్రాత్మక నేపద్యం ఉన్న ఏయూ భవనాలను పరిరక్షించే బాధ్యతను ఆర్కిటెక్చర్ విభాగ విద్యార్థులకు అప్ప గించినట్లు తెలిపారు. విద్యార్థులు ఒక్కో భవనాన్ని దత్తత తీసుకొని కోర్సు పూర్తయ్యే వరకు దాని పరిరక్షణతో పాటు సంరక్షణకు అవసరమైన సలహాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏయూ ఆర్కిటెక్చర్ విభాగాధిపతి ఆచార్య విశ్వనాథకుమార్, ఆచార్య రేవతి, గీతం ఆర్కిటెక్చర్ విభాగ డీన్ డాక్టర్ విభూతి సత్యదేవి. ఐఐఏఎన్ చాప్టర్ చైర్మన్ విజయభాస్కర్, ఐఐఏ విశాఖ చాప్టర్ చైర్మన్ రాజేష్, విభాగ పరిశోధ కులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కథల పుస్తకాన్ని ఆవిష్కరించిన వీసీ

**ఏయూ న్యూస్, అక్టోబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆచార్యులు అయ్యగారి సీతారత్నం రచించిన కూరాకులమడి కథల పుస్తకాన్ని ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఇటీవల తన కార్యాలయంలో ఆవిష్కరించారు. వీసీ మాట్లాడుతూ సమకాలీన, సాంఘిక సమస్యలపై అవగాహనతో ఆసక్తికరంగా, విజ్ఞాన దాయ కంగా దాసిన కథల సంపుటిగా ఈ పుస్తకం నీలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమో హన్ తదితరులు పాల్గొన్నారు.



Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha, Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422